



యం.వి.యస్. హరనాథరావు

# హరిజనవాడ తగలబడుతున్నది.

ఏ భూస్వామి నిప్పంటించమని చెప్పలేదు. ఆర్నెల్లనుంచి తగలబడుతోంది. గాంధీ మహాత్ముడు దిగిరాలేదు.

అరుంధతి తప్పు చేస్తోంది.

పెద్ద దొరతో ఆర్నెల్లనుంచి తప్పు చేస్తోంది. రాత్రిళ్ళు కొడుకు దీపంచూపుతూ పెద్ద దొర కొష్టానికి తల్లిని చేరుస్తాడు. పెద్ద దొర అపుడే భోంచేసి కొష్టం దగ్గరి కొస్తాడు. అరుంధతి సిగ్గుపడుతుంది. అలవాటయిన పనికి తొందరేమిటన్నట్లు మాటల్లోకి దిగుతాడు పెద్ద దొర. అరుంధతి కొడుకు తల వంచుక దూరంగా నిలబడతాడు. తెల్లవారగానే అరుంధతిని వెంటబెట్టుకుని హరిజనవాడకు వస్తాడు.

ఇది ఆర్నెల్లనుండీ జరుగుతున్న కథ.

ఊరికి దూరంగా శపించబడ్డ మునుల్లా వున్నాయి హరిజనవాడలోని గుడిసెలు. నాగరిక ప్రపంచం తిని పారేసిన ఎము

కళ్లా వున్నారు అక్కడి మనుష్యులు. ఇప్పుడిపుడే సూర్యచంద్రుల్నే కాకుండా అన్యాయాన్ని, నిజాన్ని తెలుసుకుంటున్నారు.

సూర్యుడు రాలేదు. బ్రాహ్మణవీధిలో అవధాన్ల గారింటి మీద స్వాతంత్ర్య గీతం పాడుతోంది మాలకాకి.

కోటేశు ముందు నడుస్తున్నాడు. అరుంధతి వెనక వస్తోంది. పెద్దదొర బద్ధకంగా లేచి అంటరానిదాన్ని తాకిన చేతులు, పెదాలు, బావి దగ్గర కడుక్కొని బయలు

"ఇపుడు కొడుకు పేత పక్క లేయించుకుంటున్నదీ – రేపు అద్నే పక్కలోకి రమ్మంటది."

కోటేశు తల్లి వైపు చూశాడు.


అరుంధతి కళ్ళ నీళ్ళలో రక్తం కనిపించింది.

తల్లీ కొడుకులు గుడిసె దగ్గరకు చేరారు. భోరున ఏడ్చింది అరుంధతి. "అమ్మా" అన్నాడు కోటేశు. తండ్రిలా చేరదీశాడు. కొడుకు చేతిలో బిడ్డలా కన్నీళ్ళు కారుస్తూ విల విల లాడింది అరుంధతి.

"నీవు తప్పు చేయడం లేదమ్మా–నీవు పతివ్రాతవే."

అరుంధతి కన్నీళ్ళు తుడుచుకుంది.

ఆ గ్రామంలో గాలి, నీరు, దేవుడు, సత్యం, ధర్మం, న్యాయం తప్ప మిగిలినవన్నీ పెద్ద దొరవే. తనకోసం– భగవంతుడు పదకొండవ అవతారం ఎత్తకుండా వుండడు. గ్రామంలో దేవుడి ఉత్సవాలు చాలా గొప్పగా చేస్తాడు– ఆయన గొప్ప ధర్మకర్త. తనకున్న జబ్బులు, వస్తాయని చెప్పిన జబ్బులు, తన ప్రాణానికి హామీ ఇవ్వవని తెలిసినప్పుడు తన అవసరానికి



# కోడి చంపిన పుత్రి నెత్తురు

దేరాడు ఊళ్ళోకి.

మాలపల్లి బావిలో నీళ్ళు ఎండిపోతే, ఊరి చెరువులో నీళ్ళు ముంచను ప్రయత్నించిన తన తండ్రిని కొట్టిన దెబ్బలు అరుంధతికి ఇంకా గుర్తున్నాయి.

రాత్రి పెద్ద దొర తన బుగ్గమీద ఎంగిలి రాసినపుడు తను కపితీరా తన ఎంగిలి పెద్ద దొర బుగ్గకు అంటించింది.

రాత్రిలేని అంటరానితనం పగలు ఎక్కడ్నించి వస్తుందా అనుకున్నాడు కోటేశు.

పల్లెలో ముసలి ముత్తడు ఎదురొచ్చాడు.

"సిగ్గులేని బతుకు" పుమ్మేశాడు.

వెలివేసిన వాళ్ళలో చెడిపోయిన వాళ్ళను ఎలా ఎక్కడ మళ్ళీ వెలివేయాలో అర్థం కాలేదు ముసిలోడికి.

మాలపల్లి బావి దగ్గర సుబ్బాయి అంది

వీలుగా ఊళ్ళో చిన్న హాస్పిటల్ పెట్టించాడు– ఉదారశీలుడు.

అరుంధతి అందాన్ని చూసినప్పటినుంచి అనాథశరణాలయం కట్టించాలను కున్నాడు కాని, అరుంధతి భర్తే పెద్దదొర వుదార బుద్ధి గ్రహించలేదు.

అరుంధతి మొగుడు దానుకు గాంధీగారెవరో తెలియదు. కాని తన ముత్తాత తన తాతకు, తాత తండ్రికి, తండ్రి తనకు చెప్పిన మాటలు మరచిపోలేదు. తన తాత వెనుక చీపురు, ఉమ్మి వేయను మెడలో ముంత కట్టుకునేవాడని తండ్రి చెప్పినపుడు తను నవ్వాడు. పెద్దదొర నాయన వస్తుంటే తన తండ్రి లేవలేదని,కొట్టినపుడు కారిన రక్తాన్ని చూసి ఏడ్చాడు. తగులుతున్న దెబ్బలకు. అయ్యా అరుస్తున్న అరుపులు విన్నాడు. ఆ రక్తం. అరుపులు దాసు గుండెల్లో మేకులు కొట్టాయి. తనిపుడు

పెద్దదొర పొలంలో పని చేసుకుంటున్నాడు. ఆకలితో వున్నవాళ్ళకు అభిమానం వుండదు.

పరిస్థితులు మారుతున్నా సవర్ణులు ఇన్నాళ్ళ తమ అధికారాన్ని, హరిజనులు తమ బానిసత్వాన్ని వదులుకోలేకపోతున్నారు. బిడ్డకు తల్లి పాలు ఎలా ఇస్తుందో శాస్త్రప్రకారం చెప్పే డాక్టరువల్ల బిడ్డకు కడుపు నిండదు. పాలిచ్చే తల్లి కావాలి. సమస్యలకు ప్రణాళికలు, ఉపన్యాసాలు

---

వరదుధూరి వెంకట సత్య హరనాథరావునే నేను–గుంటూరు, ఒంగోలు పట్టణాలలో విద్యాభ్యాసం చేశాను. ఒంగోలు పి.ఎ.పి.పి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగ వయో పరిమితి దాటింది నా వయసు. పెళ్ళి కాలేదు. కాబట్టి



శ్రీమతి పేరు తెలియదు. ప్రభుత్వ స్వయం ఉపాధి కల్పనా పథకంలో ఓ చిన్న కాఫీ వ్యాపారం వుంది. నాటకాలాడే వాళ్ళకు నన్ను నటుడిగా, దర్శకుడిగా, రచయితగా తెలుసనుకుంటాను. నేను వ్రాసిన "జగన్నాథ రథచక్రాలు" నాటకాన్ని మా స్నేహ సమాఖ్య ద్వారా ఎన్నో పోట్లు ప్రదర్శించాం. కీర్తిశేషులు గోరా మొదలైన పెద్దలు ప్రశంసించారు. ఆ నాటకానికి మద్రాసు కళాసాగర్ వారు ఉత్తమ రచన బహుమతిని అందచేశారు.

నా ఇటీవలి రచన "క్షీరసాగర మథనం" నాటకం ఎన్నో బహుమతులు అందుకున్న విషయం నాటకాభిమానులకు తెలుసు. నా మరో నాటిక "అంతం కాదిది ఆరంభం", గిద్దలూరు పద్మనాభ కళాలయవారు ప్రదర్శిస్తూ, బహుమతులు అందుకుంటున్నారు. మరో నాటక రచనకు నేను తీసుకున్న మొదటి ఊపిరి ఈ కథ. బహుమతి వచ్చింది కనుక ఇదే నా మొదటి కథ అని అనను కాపీ. నా మొదటి కథ "ఆంధ్రజ్యోతి"లో చాలా రోజుల క్రితం కనిపించింది. దరిమిలా చాలా కథలు తిరిగొచ్చిన తరువాత–కథలు వ్రాయడం మానిపోయి మళ్ళీ మొదలుపెట్టిన తరువాత తిరిగిరాని కథ బహుమతి పొందింది. నా మిత్ర బృందం ప్రోత్సాహం, అభిమానం సంపాదించడం తప్ప మరే హాబీలు లేవు. "ఆంధ్రజ్యోతి" సంపాదకవర్గానికి నా కృతజ్ఞతలు

—హరనాథరావు

కాదు కావాల్సింది- పరిష్కారాలను అమలు పరిచే చిత్తశుద్ధి. నైతిక బలం కావాలి.

ఆ రోజు- హరిజను లందరికి దక్షిణం వైపు పోరంబోకు సాగు చేసుకునేందుకు పట్టాలిచ్చారు.

హరిజనవాడలో అంటరానితనం స్నానంచేసింది. కొన్ని వందల ఏళ్ళనాటి బానిసత్వం మొదటిసారి స్వాతంత్ర్య దినం జరుపుకుంది.

కానీ—

పెద్ద దొరకు ఆ రాత్రి కల వచ్చింది. దాసుకు తను చెప్పులు కుడుతున్నట్లు, తన తండ్రి మాలపల్లి వూడుస్తున్నట్లు కలలోకి వచ్చాడు.

పోరంబోకు తనదే అన్నాడు పెద్దదొర. పట్టాలు చూపించను భయపడ్డారు హరిజనులు. దాసు ముందుకు వచ్చాడు. అందరు పట్టాలు చూపించారు.

పెద్దదొర బెదిరించాడు. పెద్దదొర కడుపు ఆ క్షణంలో మండిపోయింది. ఇన్నేళ్ళ నుంచి మండిపోయిన ఎన్నో కడుపులు ఒక్కసారిగా దాసు కడుపులో తలా ఒక చితుకు వేశాయి.

పెద్ద దొర చేతి కర్ర దాసు తల మీద పడింది. రక్తం కారింది. అరుంధతి పరుగెత్తుకుంటూ వచ్చింది. కొటేశు పెద్దగా ఏడ్చాడు. మిగిలిన వాళ్ళకు ఏం చేయాలో తోచలేదు.

అరుంధతి పెద్ద దొరను శపించేలా చూసింది. అతను రాయికాలేదు- అరుంధతి దేవత కాదు కాబట్టి.

"లంజె కొడకా! నీ అంతు తేలుస్తాను" అన్నాడు పెద్ద దొర.

దాసు తిరగబడ్డాడు కసితో. పెద దొర చేతిలోని కర్ర దాసు వొళ్ళంతా తాకింది. అరుంధతి ఏడ్చింది. దుమ్మెత్తిపోసింది తన కులంవాళ్ళమీద.

పెదదొర అలసిపోయాడు. దాసు సొమ్మసిలిపోయాడు.


మాలపల్లి "దొరా" అని అరిచింది. అలసిపోయిన దొర ఆశ్చర్యంగా చూశాడు. అందరి చేతిలో గునపాలు.

మొదటి సారిగా ఒక్క అడుగు వెనక్కు వేశాడు పెద్దదొర.

"నాయాళ్ళల్లారా-ఒళ్ళు కొవ్వెక్కిందిరా! ఇయ్యాళ మీ సావో, నా బతుకో తేలాలి. బంజరును ఎట్టా సాగుసేత్తారో సూత్తాను. లేకపోతే నేను మీకు పుట్టినోడ్నే."

# గుర్రపాఠం

ఏది గుర్రం.
వేగానికి దీన్ని
బాణంతో పోలుస్తారు.
ఇంతకన్నా వేగవంతమైన
మారణ సాధనాలు
ఇటీవల వచ్చాయంటున్నారు.
కాని మృత్యువుకి తెలుసు



మొన్న తవ్వకంలో బైటపడ్డ
అశ్వ కంకాళాన్ని చూశాను.
బాణంలా మూతి చాపుకుని
పక్క టెముకల ఆరెల్ని విచ్చుకుని
మృత్యులక్ష్యం కేసి
రివ్వున ప్రయాణిస్తోంది.

— ఇస్మాయిల్

---

మాలపల్లిలోని మాలకాకి స్వాతంత్ర్య గీతం మరచిపోయింది.

వారం రోజుల తర్వాత....

ఊరి చివర ఓ శవం.

నాలుగు రోజుల క్రితం కలెక్టరు దొర దగరకు వెళ్ళిన దాసు ఇంకా తిరిగిరాలేదు. అరుంధతిగుండెలుబాదుకుంది. హరిజనవాడ కదిలింది శవాన్ని చూడను. అరుంధతి కదిలింది కోటేశుతో, ఆ శవం తన మొగుడిది కాకూడదనే ఆశతో, నమ్మకంతో భయంతో.

శవం భయంకరంగా వుంది. కుక్కలు ముఖాన్ని పీక్కుతిన్నాయి. (?). మాల పల్లికి కళ్ళు తిరిగాయి. శవాన్ని చూసి అరుంధతి వెర్రికేక వేసింది. కోటేశు దగ్గరగాపోయి శవాన్ని చూశాడు. పెద్ద దొర కొట్టిన దెబ్బలకు చచ్చిపడి వున్నాడు.

అంటరానితనం చరిత్రలో సవర్ణుల అధికారానికి చచ్చిపోయిన వాళ్ళ భార్యల గొంతులు అరుంధతి గొంతులో లీనమై పలుకుతున్నాయి.

అరుంధతి కడుపులో పేగులు చిక్కుపడ్డాయి. తన భర్త తాకిన రొమ్ములు నగ్నంగా మాలపల్లిని వెక్కిరిస్తున్నాయి.

ఏడ్చిన కళ్ళు ఎర్రబడ్డాయి.

* * *

"చాలా పాపం చేయిస్తున్నావు మావా."

"తొందరపడి సేయించేవన్నీ పాపాలేరా! నిన్ని పనిలోకి దింపింది నాకు నీతులు సెప్పడానికికాదు"

"అయితే ఇపుడేం చేయమంటావ్?"

"సచ్చినోడు దాసు కాదని రిపోర్టు రాసెయ్. దాసుగాడు ఇయ్యాళ రాత్తిరే నా ఇనుప బీరువా బద్దలుకొట్టి పారిపోనాడని మరో రిపోర్టు రాసెయ్. సచ్చినోడు ఫోరా అడుక్కునే వోడని బలంగా రాసెయ్".

"మాలపల్లిలో ఎవరన్నా ఎదురు తిరిగితే?"

"ఎదురు తిరిగితే నీకేస్లాను సెప్పను, నేను బతికివుండేవోడ్ని కాను. స్టేటుమెంట్లు గట్టిగా రాయించు."

* * *

ఊరిబైట శవం దాసుది కాదని రిపోర్టు వ్రాశారు- ఇన్‌స్పెక్టరు గాంధీరావుగారు. నిజమేనంటూ ఆ వూరికి అయిన పంచాయితి ప్రెసిడెంటు, ఆ ప్రాంతానికి కాబోయే యం. యల్. ఏ. సంతకాలు పెట్టారు.

ఇన్‌స్పెక్టరు కొత్తగా మోటారు సైకిల్ కొన్నాడు. రాబోయే ఎన్నికలకు ఇరవై వేలు బ్యాంకులో వేసుకున్నారు ప్రెసిడెంటుగారు.

కానీ అందరికీ ఒకటే ఆశ్చర్యం.

దొరికిన శవం దాసుది కాదు అన్న

రిపోర్టు మిద అరుంధతి, కోటేశులు వేలి ముద్రలు వేశారు.

అరుంధతి సులభంగా పెద్ద దొరకు లొంగిపోయింది. ఎదురు తిరుగుతాడను కున్న కొడుకు దీపం వెలుగులో తోడుగా తల్లిని పెద్దదొర కొష్టానికి తెస్తున్నాడు. దీపం ఆరిపోగానే చీకట్లో మోకాళ్ళమీద తల పెట్టుకుని గంగరావి దగ్గర కూలబడి పోతాడు.

పల్లెలో అరుంధతి అంటరాని దానికంటె హీనంగా జాతి తక్కువైపోయింది.

అరుంధతిని ఆ పల్లెలో తిట్టని వాళ్ళంటూవుంటె నోరులేని దేవుడూ - నోరున్నా మాట్లడలేని పసి పాపలు.

తమకు రావలసిన భూముల మీద హక్కుల్ని మరచిపోయింది పల్లె. న్యాయం ధర్మాల్ని గురించి మాట్లాడే వాళ్ళు హక్కుల్ని గురించి తెలియని అమాయకులు, వాటిని సాధించుకోలేని పిరికివాళ్ళు. అందుకే అరుంధతి ఇంటికి నిప్పు పెట్టాలా, అక్కర్లేదా అన్న ఆలోచనలో పడింది పల్లె.

"నిప్పు పెట్టకపోతే గ్రామంలో ఈ ఏడు పాపం తప్ప పొలాలు పండవు" అని నొక్కి చెప్పారు సిద్ధాంతిగారు.

"ఓరికిరా పూలు."

"మాయమ్మకు."

"బలే కట్టబడుతున్నావురా- తమ్ముడు పుడతాడా, చెల్లెలు పుడుతుందా?'

"పెద్ద దొర అదురుష్టం" నవ్వాడు కోటేశు.


"సిగ్గు లేదంట్రా ఎర్రి నా కొడకా." పల్లె పరువును పెడ గొడుతున్నావు. రొమ్ము పాలు తాగి రొమ్ముల్నే అద్దెకిచ్చు కుంటున్నావు. ఎందుకురా ఈ ఎదవ బతుకు?'

పల్లెలో ప్రతిఇల్లూ ఇదేమాట.

రామాయణంలోని సీత అరుంధతిని అసహ్యంగా చూసింది. నీవొక పవిత్ర భారతదేశ స్త్రీకి వారసురాలివేనా అని అడిగింది సత్యవంతుడి భార్య. ఇనుప గుగ్గిళ్ళు అరుంధతి మొహాన రక్తం కారే టట్లు విసిరింది అనసూయ.

కాని పైన చెప్పినవి జరగలేదు.

మరియమ్మ మాత్రం అడిగింది. "కట్టుకునోడ్ని సంపినోడ్ని రంకు మొగుడ్ని చేసుకున్నావు, కడుపున పుట్టినోడ్ని కాపలా



వోడ్ని సేసుకున్నావు. కర్మగాలి రేపు కూతురు పుడితే నీ పోలికే వొచ్చి నీ కొడుకు మీద కెగపడతాది."

అరుంధతి ఇంకా విరిగి పడని ఆకాశం వైపు చూసింది. భూకంపం రాని భూమి వైపు చూసింది. ఇంకా చావని తన శరీరాన్ని చూసుకుంది. గుడిసెవైపు పరుగెత్తింది.

కొటేశు ఒంటరిగా ఏడుస్తున్నాడు. తల్లిని చూశాడు. అమ్మా అన్నాడు. "కొటేశూ" అంటూ కొడుకు ఒడిలో పడిపోయింది.

మూర్తీభవించిన దుఃఖం ఒంటరితనంగా ఏడుస్తున్నట్లు వుంది.

తల్లి తలలో మల్లెపూలు పెట్టాడు. కన్నీళ్ళు తుడిచాడు. లాంతరు వెలుగులో ముందుకు సాగాడు.

అరుంధతి నడుస్తోంది.

* * *

పెద్దదొర చచ్చిపోయాడు.

దక్షిణంవైపు పొలంవద్ద చచ్చిపడి వున్నాడు, కాదు - చంపబడి వున్నాడు. అరుంధతి ఏడుస్తోంది

మాలపల్లి నడక నేర్చుకుని వస్తోంది

పెద దొర కొడుకు పైకి ఏడవడం మరచిపోయి లోపల ఏడుస్తున్నాడు.

పెద్ద దొర ప్రక్కన రక్తసిక్తమైన గొడ్డలి.

పెద్ద దొర తల రక్తంలో ముంచినట్లు వుంది. రక్తం దుర్మార్గపు కంపు కొడుతోంది. శవాన్ని చూసిన ఏ మనిషయినా ఎవరికీ ఆ చావు రాకూడదనుకుంటాడు. చితికిపోయిన ముక్కు దగ్గర ఈగలు వున్నాయి. ప్రేవులు వ్రేలాడుతున్నాయి.

చితకగొట్టిన కళ్ళు కార్చిన నీళ్ళు రక్తంలో కలిసి క్రొత్త రంగు సృష్టించాయి. ఎప్పుడం తినిన జాతిఎద్దులా వుంది అక్కడక్కడి శరీరం– ముక్కలు తినగా పారేసిన శవంలావుంది మిగిలిన శరీరం.

ఇన్‌స్పెక్టరు గాంధీరావుగారు వచ్చారు కాబోతున్న ఎం. యల్. ఎ. గారు వచ్చారు.

కొటేశు చెబుతున్నాడు.

"రాత్రిరి మామూలుగా మాయమ్మను తీసుకుని కొట్టంకాడికి వస్తున్నానండి. దారిలోనే అయ్యగారు కనిపించినారు. అళ్ళిద్దరిని జత సేసి ఎనక్కు తిరిగాను. పెద్దదొర ఎర్రికేక పెట్టినాడు. ఎనక్కి తిరిగిసూశాను. మా అయ్య...."

గాలికి ఊపిరి ఆడలేదు.

"నా మొగుడు–" ఏడుస్తూనే అంది అరుంధతి.


మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు!




కాటలాగు కోరువారు 50.పై. పోస్టల్ స్టాంపులు పంపవలయును. VIJAYA




నవతరం ..... 8-00
తప్పెవరిది? .... 7-50
తరంగాలు .... 9.00
సజీవ స్మృతులు .... 10.00

పోల్కంపల్లి శాంతాదేవి

ప్రేమపూజారి ... 11.00
వరమాల ... 6.00
కర్పూరహారతి ... 7.00
పరిహారం ... 6.00

జి. ఎస్. సూరి

సిస్టర్ సుజాత ....8.00
శర ఉత్తరానికి జవాబురాదు 9.00

బొమ్మ హేమా దేవి

సంసారబంధం ... 8.00
పొగమంచు .. 7.00
మహానంద ... 6.00
మనస్విని .. 6.00

పవని నిర్మల ప్రభావతి

దారులు-గమ్యాలు .. 6.00
నలుగిళ్ళ లోగిలి ... 6.00

తిరిగిరాని రైలు .. ఆరేటి నాగమణి . 6.00
కర్మసాక్షి .. వంశీ . 8.00

నవసాహితి బుక్ హౌస్
విజయవాడ 2

మీకు కావలసిన పుస్తకం ధర
M. O. ద్వారా పంపండి.

SAVITA


"ఆ గొడ్డలి తీసుకుని పెద్దదొర ఎదురుగా నిలబడి ఎర్రి నా కొడకా-నీ ఇన పెట్టె కాదురా 'నీ తల బద్దలు కొడతాను. నా పెళ్ళాన్ని సెడగొడతావురా" అని నెత్తి మీద గొడ్డలేసుండు.అమ్మ అడంపోయింది. నేనూ అడ్డం పోయినాను. అయ్య గొడ్డలి ఇసిరుండు. మాకు భయమేసినాది. పెద్ద దొర తల పగిలిపోయింది. గుండెలు పొడిసినాడు. పొట్ట సిల్చినాడు. మేం కేక లేసినాం. అయ్య సిక్కకుండా సీకట్లో కలసి పోనాడు మారాజా."

స్టేటుమెంటు తయారయింది- పాత కక్షల మూలంగా దాసు పెద్దదొరను చంపాడని.

ఇన్‌స్పెక్టరు గాంధీరావుగారు ఏడవలేక మౌనంగా వున్నాడు. ఉద్యోగం ఇప్పించిన మావ, కొనిపెట్టిన మోటారు సైకిల్ చచ్చిపడివున్నాయి.

తను చంపిన న్యాయానికి తను రాసిన మరణ శాసనం-

తను చంపిన ధర్మానికి గతంలో తను కట్టిన సమాధి- పెద్దదొర చావును ఆహ్వానించాయి, ఆశీర్వదించాయి. ఇన్‌స్పెక్టరు చేతులు డ్యూటీలో వణికాయి.

కాబోయే యం. యల్. ఏ. గారికి దయ్యాల మీద నమ్మకం లేదు కాబట్టి, పెద్ద దొర సొమ్ము తిన్నాడు కాబట్టి కృతజ్ఞతా సూచకంగా నిలబడిపోయారు.

పెద్ద దొర కొడుక్కి దాసు చావలేదేమో నన్న అనుమానం వచ్చింది. తండ్రి శవం తన శవంలా కనబడింది.

"ఆరేళ్ళ క్రితం దాసు అనబడే హరిజనుడు పాతకక్షల మూలంగానున్నూ, తన భార్య అరుంధతిని గౌరవనీయులు పెద్ద దొరగారు ఉంచుకోవడంచేతనున్నూ గౌరవనీయులైన పెద దొరగారిని అమానుషంగా చంపినాడు."

రిపోర్టు తయారయింది.

ఇన్‌స్పెక్టరు మోటారు సైకిల్ చప్పుడులో అరుంధతి నవ్విన నవ్వు అతనికి వినిపించలేదు.

దాసు ఎక్కడున్నా పట్టి తెస్తానన్న ఇన్‌స్పెక్టరు గాంధీరావు మధ్య దారిలో బండి ఆపి పెద్దగా ఏడ్చాడు.

పెద్దదొర కొడుకు భూములు హరిజనులకిచ్చాడు. దాసు తిరిగి వస్తాడనే నమ్మకంతో కాదు. అరుంధతుల్ని తయారు చేయకూడదనే భయంతో.

అరుంధతి ఆమె గుడిసె నీడలో మాలపల్లి సిగుపడి తలవంచుకుంది.

పూసలు, బొట్టు తీసేసిన అరుంధతి, ఒళ్ళో పడుకున్న కోటేశూ. ఇద్దరూ పెద్దగా నవ్వుకున్నారు- పెద్ద దొర చావును గురించి. ఇంకా పెద్దగా ఏడ్చారు ఆరేళ్ళ క్రితం చనిపోయిన మొగుడి కోసం, తండ్రికోసం.

తూర్పున సూర్యుడు లేడి చంపిన పులి నెత్తురు పూసుకుని వస్తున్నాడు. ★



"మంచికి స్థానం లేదు" అంటూ ఎగిరెగిరి పడుతున్న 'ఉమ'